
# సత్యవాక్కు




## క్రైస్తవ మాస పత్రిక

# మీకొక సదవకాశము !

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "స త్య వా ణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొందియున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 15 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి ! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి !!

**SATYA VANI**
**(P.O. Box 80) Sambh.murthi St.**
**KAKINADA-533 004**

గమనిక :- మీరు M.O పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రెసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియ జేయండి. ఇది అత్యవసరం !!


Razan Electric Press, Kakinada.

# సత్యవాక్యము

**THE WORD OF TRUTH**

P.O. Box 80, KAKINADA, A.P. 533001

Phone : 0884-73722

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 13 జనవరి 1993 సంచిక 6


# సంపాదకీయము

## సహవాసము

## ( Fellowship )

సహవాసము మానవుని జీవితములో చాలా విలువైనది. సహవాసము మీదనే మానవుని జీవిత విధానము ఆధారపడి యుండును. "సహవాసదోషి గుణోభవంతు" అని పెద్దలు అనేకులు అంటూ యుంటారు. దీని అర్థము, ఎటువంటి వారితో సహవాసము చేస్తే వారి గుణము వచ్చును. దుష్టునికి దూరముగా నుండుము. మంచివానికి మర్యాదనిమ్ము అనే సామెత కలదు. దొంగతో సహవాసము చేస్తే వాని గుణము వచ్చును. దుష్టునితో సహవాసము చేస్తే వాని గుణము వచ్చును. మంచివానితో సహవాసము చేస్తే మంచి గుణము వచ్చును. తాగుబోతుతో సహవాసము చేస్తే వాని గుణము వచ్చును. అనేకులు వారివారి సహవాస క్రియలను బట్టి ప్రతిఫలము పొందుట ఈ లోకములో చూచుచున్నాము.

# మానవ సహవాసము వ్యర్థము

కొంతమంది సహవాసము వలన వచ్చే ప్రతిఫలము తెలుసు కూడ వారితో సహవాసము చేస్తూ వుంటారు. దొంగతనము వ వచ్చే ప్రతిఫలము తెలుసుకొని వారితోనే కొంతమంది సహవాస చేసి జైలుపాలగుచున్నారు. అలాగే చెడు సహవాసము చేసి వా జీవితములను పాడుచేసుకొనుచున్నారు. ఈ విధముగా మానవ జీవితమును పతనమునకు నడిపించే సహవాసము లన్నియు సాతా సంబంధమైనవి. వాటివలన మానవుని జీవితములో సంతోషము వుండదు. శాంతి వుండదు, సమాధానము వుండదు, వారి జీవితాంతము దుఃఖము ఆయాసము వేదనలు కష్టములతో గడుపుదురు. పై వా నుండి విడుదల పొందాలంటే నీ జీవితమును నిత్య సంతోషము, నిత్య ఆనందము, నిత్య జీవముతో, సుఖ సంతోషములతో సాగించాలను కుంటే ఒకే ఒక మంచి సహవాసము వెదకి వారితో సహవా ముండుము. మంచి సహవాసములో నెమ్మది వున్నది. శాంతి వున్నది సమాధానము వున్నది. నీ జీవితమునకు ఏది మేలుకరమో అ మంచి సహవాసములో యున్నది. ఈ లోక సహవాసము లన్నియు ఒకనాటికి మానవుని పతనమునకు (మరణమునకు) నడిపించును. ఎందు కనగా లోకము సాతానుకు సంబంధించినది. ఈలోక రాజ్యము లన్నియు ఈ లోక అధికారమంతయు సాతానుకు అప్పగింపబడి యున్నది (లూకా 4 : 6). ఈ అధికారమంతయు ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును అది నాకప్పగింపబడి యున్నది. అదేవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తును అని సాతాను చెప్పెను. కాబట్టి ఈలోక సహవాసము లన్నియు సాతానుకు చెందినవి. వాని సహవాసము చాలా అపాయము. వానికి దూరముగా నుండుము. ప్రస్తుత కాల ములో ఈ భయంకర దినములలో అనేక సహవాసములు (బోధకులు

మనమధ్య వున్నారు. ఇవి మనుష్యులయొక్క అధికారముతో కూడిన సహవాసములు. మనుష్యుల సహవాసము వ్యర్థము. వారి సహవాసము ద్వారా నీ జీవితమును సరిచేసుకొనలేవు.

సువార్త సేవకొరకు కొన్ని గ్రామములకు వెళ్ళినపుడు ఆ గ్రామములోయున్న క్రైస్తవ కుటుంబములను దర్శించునపుడు వారు మాది జాన్ సహవాసమని, దేవదాసు సహవాసమని, యేసుదాసు సహవాసమని చెప్పి ఆ సహవాసమువారు వస్తే అదరిస్తామని వేరే వారిని ఆదరించమని సమాధానం చెప్పేవారున్నారు. కొందరు మనుష్యుల పేర్లు (సేవకుల పేర్లు) చెప్పి వారి సహవాసములో చేరి క్రీస్తు సహవాసమునకు దూరమౌతున్నారు. ఎంత విచారకరము! ఆలోచించే జ్ఞానము లేదు. తెలివి లేదు. బైబిలు అట్టివారికి దూరముగా వుండమని బోధించుచున్నది.

## క్రీస్తును ఆశ్రయించుట మేలు

పరిశుద్ధ గ్రంథములోని లేఖనములు ఈ విధముగా చెప్పుచున్నవి. ఆ లేఖనములు అర్థము చేసుకొన్నట్లయితే మనుష్యుల సహవాసము చేయరు. గమనించండి. 1 కొరింధి 7:23-24. "మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మనుష్యులకు దాసులు కాకండి. సహోదరులారా ప్రతి మనుష్యుడును ఏ స్థితిలో పిలువబడునో ఆ స్థితిలోనే దేవునితో (క్రీస్తుతో) సహవాసము కలిగి ఉండవలెను". ఎందుకనగా మనుష్యుల సహాయము వ్యర్థమని కీర్తన 108:12లో చెప్పెను. కీర్తన 118 : 8-9లో మనుష్యులను నమ్ముకొనుటకంటే యెహోవాను (క్రీస్తును) ఆశ్రయించుట మేలు. రాజులను నమ్ముకొనుటకంటే యెహోవాను (క్రీస్తును) ఆశ్రయించుట మేలని వ్రాయబడి యున్నది. కీర్తన 16:4లో యెహోవాను (క్రీస్తును) విడిచి వేరొకని అనుసరించు వానికి శ్రమలు విస్తరించును. ఈ లేఖనములను

బట్టి మనుష్యుల సహవాసము చేయువారు క్రియలు పొందుదు
అని అర్థమగుచున్నది. సామెతలు 23:20లో ద్రాక్షారసము త్రా
వారితోనైనను మాంసము హెచ్చుగా తిను వారితోనైనను సహ
వాసము చేయకుము. సామెతలు 22:24-25 లో కోపచిత్తునితో సహ
వాసము చేయకుము. క్రోధముగల వానితో పరిచయము కలి
యుండకుము. నీవు వాని మార్గములను అనుసరించి నీ ప్రాణమునకు ఉ
తెచ్చుకొందువేమో. కీర్తన 146:3-4. రాజుల చేతనైనను నరుల చే
నైనను రక్షణకలుగదు. వారిని నమ్ముకొనకండి. మనుష్యులతో సహ
వాసము చేయువారు వారియొక్క క్రియలు నేర్చుకొందురు. కీర్త
106:35-36లో అన్యజనులతో సహవాసము చేసి వారి క్రియల
నేర్చుకొనిరి. వారి విగ్రహములకు పూజ చేసిరి. అవి వారికి ఉ
ఆయెను. ప్రియ సహోదరా సహోదరీ నీ సహవాసము ఎవరితో
వున్నదో ఒకసారి జ్ఞాపకము చేసుకొనుము. నూతన నిబంధన గ్రం
ములో యేసుప్రభువు నాకు వేరుగా ఉన్న సహవాసములకు దూర
ముగా వుండమని బోధించినారు. మార్కు 13:21-23 "కాగా ఇదిగో
క్రీస్తు ఇక్కడ వున్నాడు. అదిగో అక్కడ ఉన్నాడు అని యెవడైన
మీతో చెప్పిన యెడల నమ్మకుడి. ఆ కాలమందు అబద్ధపు క్రీస్తులును
అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైన యెడల ఏర్పరచబడిన వారిని
మోసపుచ్చుటకై సూచక క్రియలను మహాత్కార్యములను అగు
పరచెదరు. మీరు జాగ్రత్తగా ఉండుడి. ఇదిగో సమస్తమును మీతో
ముందుగా చెప్పియున్నాను". పైన చెప్పిన సహవాసములనుండి
వేరై జాగ్రత్తగా నా సహవాసము గలిగి యుండమని క్రీస్తు
హెచ్చరించుచున్నారు.

## వివిధ బోధలనుగూర్చి జాగ్రత్త

అలాగే అపో. పౌలు కూడా సంఘములకు ఉత్తరములు
వ్రాస్తూ అనేక సహవాసములు, వారి బోధలను గూర్చి వివరించి అ

సహవాసములకు దూరముగా వుండమని బోధించినాడు. లేఖనములలో నుండి కొన్ని బోధలు (సహవాసములు) చూచి వాటినుండి దూరముగా వుండడానికి ప్రయత్నములు చేయుము. క్రీస్తు సహవాసము కలిగియుండుము.

| సాతాను సంబంధమైన సహవాసములు | క్రీస్తు (సత్య సహవాసము)<br>క్రీస్తు సహవాసము |
|---|---|
| రోమా 16:17 వ్యతిరేక సహవాసము బోధలు | సువార్త ,, |
| గలతీ 1:8 వేరొక సువార్త | నిజమైన సువార్త ,, |
| 2 థెస్స 3:6,14వ అక్రమబోధ సహవాసము | క్రమమైన ,, |
| 1 తిమోతి 1:3-7 భిన్నమైన ,, | ఒకే ,, |
| 2 తిమోతి 2:14 వినువారిని చెరుపు ,, | వింటే నిత్యజీవ ,, |
| 2 పేతురు 2:16 చమత్కార బోధ ,, | చమత్కారములేని ,, |
| 2 పేతురు 3:17 నీతికి విరోధమైన ,, | నీతి ,, |
| 2 తిమోతి 4:3-4 కల్పనాకథలుస్వకీయ ,, | కల్పితములేని ,, |
| 1 తిమోతి 6:20 అబద్ధ ,, | నిజమైన ,, |

పైన చెప్పబడిన సహవాసము లన్నియు ప్రస్తుత దినములలో మనముందున్నవి. 2 పేతురు 2:1 లో అబద్ధ ప్రవక్తలు ప్రజలతో ఉండిరి (ఉన్నారు). అటువలెనే మీలోను అబద్ధ బోధకు లుందురు (సహవాసములు). వీరు తమ్ము నుకొనిన ప్రభువునుకూడా విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు నాశనకర మగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుచుందురు. అలాంటి సహవాసమునకు అలవాటు పడినవారు నాశనకరమై మరణము పొందుదురు. 1 పేతురు 5:8లో నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె

ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. జాగ్రత్త!
1 తిమోతి 4:1-2 అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల
వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధ
యందును లక్ష్యముంచి (సహవాసము) చేసి విశ్వాస భ్రష్టులగుదురని
ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. కాబట్టి 1 తిమోతి 4:7 అపవిత్రము
లైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి దేవభక్తి విషయములో
నీకు నీవే సాధకము చేసుకొనుము. ఇప్పటికైనా మించిపోయినది
లేదు. ఏ సహవాసములో యున్నావో జ్ఞాపకము చేసుకొని తీర్మా
నము చేసుకొనుము. కీర్తన 26:4-5 పనికిమాలిన వారితో నేను సాంగ
త్యము చేయను. వేషధారులతో పొందు (సహవాసము) చేయను
దుష్టుల సంఘము నాకు అసహ్యము. భక్తిహీనులతో (సహవాసము)
సాంగత్యము చేయనని నిశ్చయించుకొనుము.

## వాక్యముద్వారా విమోచన

పైన చెప్పబడిన సహవాసములనుండి విడుదల పొందాలంటే
ఏమి చేయాలని ఆలోచించుచున్నావా? అయితే లేఖనములు పరిశీ
లించుము. ఎందుకనగా అవి దేవుని మంచిసహవాసమును తెలియజేసి
ఆ సహవాసమునకు నడిపించును. కీర్తన 119 : 9. యౌవనస్థులు
దేనిచేత తమ (సహవాసము) నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్య
మును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా. వాక్య
మును చదివి జాగ్రత్తగా అర్థము చేసుకొన్నట్లయితే సత్య సహవా
సము తెలుసుకొనగలవు. దానిలోఉన్న సంతోషము ఆనందము
నీదగును. అందుకే యోహాను 8:31లో ఈవిధముగా చెప్పుచున్నారు:
మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై
యుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును
స్వతంత్రులనుగా చేయును. 1 యోహాను 1:3 మాతో కూడా మీకును

సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని వినిన దానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను వున్నది. ప్రియులారా పై లేఖనములు గ్రహించితిరా? అంత్యదినములలో దుర్దినములలో అపాయకరమైన దినములలో జీవించుచున్నాము. కాబట్టి ఎవరితో సహవాసము కలిగియున్నావో ఒకసారి జ్ఞాపకము చేసుకొని క్రీస్తు సహవాసము కలిగి యుండుము. తండ్రియైన దేవుడు కుమారుడైన క్రీస్తు పరిశుద్ధాత్మ సహవాసము మీ కుటుంబములను మంచి క్రీస్తు సహవాసమునకు నడిపించును గాక. ఆమెన్.

—బి. పి. పాల్.

(సువార్త మాసపత్రిక సౌజన్యంతో - సెప్టెంబరు 92 సికిందాబాదు)

---

## క్షేమాభివృద్ధి కరమైన హెచ్చరిక

కొలస్సయిలో నున్న క్రీస్తు సంఘమునకు తుకికు చేత రోమా చెరసాలనుండి పౌలు పంపిన పత్రికలో ఆ సంఘమునకు అవసరమైన అనేక హెచ్చరికలను ఆయన పొందుపరచెను. వారి క్షేమాభివృద్ధిని కాంక్షించిన ఈ అపొస్తలుడు పరిశుద్ధాత్మ ప్రేరణతో వారిని హెచ్చరించుటలోను బోధించుటలోను బుద్ధిచెప్పుటలోను తన పత్రికలను సాధనములుగా ఉపయోగించుకొని సఫలుడయ్యెను.

నేడు క్రైస్తవలోకానికి ఇవే పత్రికలు అమలులో నున్న చట్టముగా ఉన్నాయి. సంఘమునకు ఆనాడున్న సమస్యలే ఆయా చోట్ల ఈనాడు ఉండుటవలన పౌలు సూచించిన విషయాలు మనకు మార్గదర్శకంగా ఉన్నాయి.

కొలస్స 4 : 5-6 వచనాల్లో వ్రాయబడిన హెచ్చరిక నేటి

అనేక సమస్యలకు పరిష్కార మార్గంగా కనబడుచున్నది. "సంఘము నకు వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచుకొనుడి". ఈ వచనాన్ని పరిశీలించే ముందు ప్రభువు తన శిష్యులతో చెప్పిన ఒక విషయం జ్ఞాపకం చేయదలచాను. "ఇదిగో తోడేళ్ళ మధ్యకు గొఱ్ఱెలను పంపినట్లు నేను మిమ్మును పంపుచున్నాను. గనుక పాములవలె వివేకులును, పావురములవలె నిష్కపటులునై యుండుడి" మత్తయి 10:19. పాములలో నున్న వివేకము మీరు కలిగియుండాలని నిష్కపటము విషయమై పావురములవలె ఉండాలని హెచ్చరించిన విధము యిట్టి బోధ ప్రపంచమందలి ఏ యితర గ్రంధాలలోను కన్పించదు.

'సంఘమునకు వెలుపటివారు' అంటే మనము ఎవరికి సువార్త ప్రకటించి క్రీస్తునొద్దకు నడిపించాలో వారే సంఘమునకు వెలుపటి వారు. వారు విధేయులైనా కాకపోయినా వారికి సువార్త ప్రకటించాలి. వీరిలో మేధావులు, శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, ధనవంతులు, సామాన్యులు, రాజకీయ నాయకులు మరియు అధికారులు ఇంకెందరో ఉండవచ్చును. నీవు వారితో సంభాషించే విధము ఇక్కడ ఎట్లుండాలి? యిదే అంశము పౌలు బోధిస్తున్నాడు వినండి. "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తర మియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి" కొలస్స 4:6. "వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధి కరమైన అనుకూల వచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి" ఎఫెసీ 4:29.

మన సంభాషణ మృదువుగా, క్షేమాభివృద్ధికరంగా, రుచిగలదిగా, కృపాసహితముగా ఉంటే మనం నిలిచియున్న మార్గము యొక్క ఔన్నత్యాన్ని సంఘమునకు వెలుపటివారు గుర్తిస్తారు. సంఘమునకు వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచుకొనని సువార్తికులు

వుని పనిని పాడుచేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఈ అవసరాన్ని
ాలు కొలస్సయిలో నున్న క్రైస్తవులకు జ్ఞాపకం చేసిన విధం
నకు కూడ మంచి హెచ్చరిక. డంబముగా మాటలాడుటకు క్రైస్త
డు అనుమతింపబడ లేదు.

"నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై మీలో వున్న నిరీక్ష
ను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికము
ను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా
ండి, మీ హృదయముల యందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి"
1 పేతురు 3:15-16). సత్యమును ప్రేమతో ప్రకటించుట అత్య
సరము. —E.K.V. ప్రసాదరావు, చెయ్యేరు.

—o—

## క్రైస్తవ జీవితం

## (The Christian Life)

క్రైస్తవుడు అనగా క్రీస్తువంటివాడు, క్రీస్తుని పోలినవాడని
అర్థము. క్రైస్తవుడు అను పదము క్రొత్త నిబంధనలో మూడు పర్యా
యములు కన్పించును. "మొట్టమొదట అంతియొకయలో శిష్యులు
క్రైస్తవులనబడిరి" (అపొ.కా. 11:26). "అందుకు అగ్రిప్ప ఇంత సులభ
ముగా నన్ను క్రైస్తవుని చేయ జూచుచున్నావే అని పౌలుతో చెప్పెను"
(అపొ.కా. 26:28). "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభ
వించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ
పరచవలెను" (1 పేతురు 4:16).

### 1. ఆత్మానుసారమైనది క్రైస్తవ జీవితము

ఎ) అది దేవుని వాక్యమైన బైబిలును అనుసరించును.
(యోహాను 15:3; 2 తిమో 3:16-17)

బి) అది దేవుని కుమారుడైన క్రీస్తు అధికారమును గౌరవించును.
(మత్తయి 28:18-20; యోహా 12:48)

సి) క్రీస్తును వెంబడించుట కొరకు తన్నుతానే ఉపేక్షించుకొనును. (మత్తయి 6:33; 16-26)

డి) దేవుని చిత్తమును నెరవేర్చుటకు శరీరస్వభావము విడిచి ఆత్మస్వభావము గలిగియుండును (రోమా 8:5-17; 1 కొరి 9:27).

## 2. క్రొత్తగా జన్మించుట వలననే క్రైస్తవ జీవితము

ఎ) ఒకడు వాక్యమూలముగా జన్మించవలెను (యాకోబు 1:18; 1 కొరింథి 4:15)

బి) నీటి మూలముగా, ఆత్మమూలముగా జన్మించువాడు క్రైస్తవుడు (యోహా 3:3-5; 1 పేతురు 1:22-23).

సి) పాపములు కడిగివేసుకొనినవాడు (అపొ.కా. 2:38; 22:16)

డి) నూతన జీవము పొంది అందు నడచువాడు (రోమా 6:3-4).

ఇ) తన నడవడికలో ఆత్మానుసారమైన లక్షణములు కలిగినవాడు (కొలస్స 3:1-11; 2 పేతు 1:5-11)

ఎఫ్) ఆత్మీయంగా పరిపూర్ణతను కలిగియుండువాడు. (ఎఫెసీ 4:11-16; 6:10-13).

## 3. క్రైస్తవ జీవిత ఉద్దేశము :

ఎ) పరలోకము కొరకు తనమట్టుకు మనమే సిద్ధపడవలెను (మత్త 24:45-51).

బి) క్రీస్తు యేసు మూలముగా దేవునికి మహిమ చెల్లించవలెను. (1 పేతురు 2:9; ఎఫెసీ 3:21).

సి) విశ్వాసములో బలపడునట్లు తోటి క్రైస్తవులను ప్రోత్సహించవలెను (1 థెస్స 5:11, రోమా 14:19).

డి) ఇతరులకు క్రీస్తు చిత్తమేమై యున్నదో బోధించవలెను
(మత్తయి 5:13-16; మత్త 28:18-20)

ఇ) మానవత్వం కలిగి కష్టంలో ఉన్నవారికి సహాకరించాలి
(మత్త 25:31-46).

ఎఫ్) అందరి యెడల మేలు చేయాలి (గలతీ 5:10).

## 4. క్రీస్తు సంఘమునకు క్రైస్తవ జీవితమునకుగల సంబంధం

ఎ) ప్రతి క్రైస్తవుడు సంఘమనే ఆత్మీయ శరీరములో సభ్యుడే
(1 కొరింథి 12:12-20).

బి) క్రీస్తు శిరస్సైయున్న సంఘమునకు క్రైస్తవునికి సంబంధము
కలదు (ఎఫెసీ 1:22-23; 2:19-22).

సి) ఒకడు క్రీస్తు సంఘములో లేకుండా క్రైస్తవుడు కాలేడు
(ఎఫెసీ 5:23).

## 5. క్రైస్తవ జీవితము యొక్క బహుమానములు

ఎ) దేవుడు మన గత పాపములను ఎన్నడు జ్ఞాపకం చేసికొనడు
(హెబ్రీ 8:10-12).

బి) దేవునితో సమాధానం కల్గియుందుము (రోమా 5:1).

సి) క్రీస్తునందు ఆనందించెదము (ఫిలిప్పీ 4:4-7).

డి) పరలోకము పొందు అవకాశము కల్గియుందుము.
(ఫిలిప్పీ 3:13-14).

ఇ) క్రీస్తునొద్దకు యితరులను నడిపించుట వలన అశీర్వాదము
కలదు (రోమా 1:15-17).

క్రైస్తవుడు క్రీస్తును అనుసరించి ఆయన అడుగుజాడలలో నడువవలెను. క్రైస్తవ జీవితము అపరిత్నమైనది, ప్రతి క్రైస్తవుడు తనను గూర్చి తాను దేవునికి లెక్కయొప్ప జెప్పవలెను. అనేక

ఆత్మలను ప్రోత్సహించి (ప్రభువు (సంఘము) మార్గము లట్టు త్రిప్ప వలసిన భారము కలిగియుండవలెను.

ఒకడు క్రైస్తవుడు కాకుండా పైన పేర్కొనిన పనులను చేయ లేడు. ఒకడు పరలోక ఆశీర్వాదములు పొందనులేడు. దేవుడిచ్చు గొప్ప ఆశీర్వాదములు పొందవలెనంటే, నీవు ఇంకనూ క్రైస్తవుడవు కానట్లయితే, వాక్యం విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, యేసు రక్షకుడని నోటితో ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందినప్పుడు నీవు రక్షించబడుదువు. అట్టివారిని ప్రభువు తన సంఘ ముతో చేర్చుకొని ఇహ, పర సౌఖ్యములు యిచ్చును (యోహా 6:45, హెబ్రీ 11:6; రోమా 10:9; మార్కు 16:16; మత్తయి 7:21-23; యాకోబు 2:22-24). క్రీస్తు సంఘము లన్నియు మీకు వందనములు చెబుతున్నవి.

—పి. చంద్రశేఖర్,
కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్
కాకినాడ-4.

— o —

## సంఘములో పెద్దల ప్రాధాన్యత, ప్రాముఖ్యత

"ప్రతి సంఘములోను వారికి పెద్దలను యేర్పరచి ఉపవాస ముండి, ప్రార్థన చేసి వారు ప్రభువునకు వారిని అప్పగించిరి" (అపో. కా. 14:23). తీతు 1:5లో పౌలు వ్రాయుచున్న దేమనగా ప్రతి పట్ట ణములో నున్న సంఘములో పెద్దలను యేర్పరచుటకు క్రేతులో నిన్ను విడిచి వచ్చితినని తీతునకు వ్రాయుచున్నాడు. ఆ కార్యము అసంపూర్తిగా మిగిలిపోయినట్లు పౌలు వ్రాయుచున్నాడు. ప్రభువు యొక్క ఆజ్ఞ ప్రకారము ప్రతి స్థానిక సంఘములోను పెద్దలను నియ మించవలసిన ఆవశ్యకత యున్నది. లుస్త్ర, ఈకోనియ, అంతియొ

యలో పౌలు బర్నబాలు వచ్చువరకును పెద్దలు నియమింపలేదు (అపొ. 14:21-23). సంఘ నిర్వహణ కార్యక్రమములో పెద్దలు నియమింపబడక పోయినచో అది అసంపూర్తియగు కార్యక్రమముగా యెంచబడు చున్నది. ఆత్మీయముగా యెదిగిన క్రైస్తవులు లభించు కొలది సంఘము పెద్దలకొరకు కనిపెట్టవలెను. ప్రభువు వాక్య ప్రమాణమునకు సరిపోయిన యోగ్యతలు వారికి ఉండవలెను (1తిమో 3:1-7, తీతు 1:5-9). ప్రతి విషయము సంఘములో మర్యాదగను క్రమము గాను జరుగునట్లు, అప్పుడప్పుడు సంఘములోని సభ్యులు కూడికొనుట అవసరమై యున్నది. సంఘములో యోగ్యతలు గల పరిపక్వమగు వ్యక్తులు, మందకు కాపరులుగా ఎన్నిక చేయబడుట దేవుని సంకల్పములో ముఖ్యమైనదిగా కనిపించుచున్నది. సంఘ పెద్దలు యేర్పాటు చేయబడినపుడు, పరిచారకులు తమ కర్తవ్యములను సరిగా నిర్వహించుచున్నది లేనిది వారు చూడవలెను (1 పేతురు 5:2). వారు క్రీసునకు విధేయులై పరిశుద్ధ జీవితము జీవించుచు సహోదరులకు మార్గదర్శకులై యుండునట్లు చూచుకొనవలయును, మన ప్రధాన గొర్రెలకాపరి ప్రత్యక్షమైనపుడు, వారి సేవకు ప్రత్యేకమైన మెప్పు లభించును (1 పేతురు 5:3-4). సంఘములో కొన్నిసార్లు యోగ్యులైన సహోదరులు ఉండియు, వారు సంఘ పరిచర్యలో పాల్గొనుటకు నిరాకరించుట మనము చూచుచున్నాము. దేవుని వాక్యమును పరిశీలన చేసికొని అట్టివారు దైవ చిత్తమునకు లోబడుట అవసరమని, సంఘకాపరిని ఒకే పెద్దగా భావించుట, ఆయనే సంఘములో సమస్త కార్యభారములను వహించుట మతశాఖలలోని పద్ధతియని మనము గ్రహించవలెను. మరియొక పొరపాటు యేమనగా అయోగ్యులైన వ్యక్తులను సంఘ కాపరులుగా నియమించుట జరుగుచున్నది. ఇది తొందరపాటుతో కూడిన చర్య యగుచున్నది. మతశాఖలవారు అట్లు చేయుదురు. సంఘ పెద్దలను నియమించుటలో

వారికి సరియగు ఆత్మీయ యోగ్యతలు ఉన్నవో లేవో పరీక్షింపవలయును. సరియగు నవ నిబంధన సత్యమును వారు నేర్చుకొనినవారై యుండవలెను. లేని యెడల వారు సంఘమును యెట్లు నడిపించగలరు? పెద్ద అయినవాడు "తాను హితబోధ విషయములో జనులను హెచ్చరించుటకును, యెదురాడు వారిమాటను ఖండించుటకును, శక్తిగల వాడగునట్లు ఉపదేశము ననుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొను వాడునై యుండవలెను" (తీతు 1:9). దేవుని సంకల్పమేమియు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించుకొనిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో, ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవుదురు, వంకర మాటలను పలుకు మనుష్యులు మీలోనే యున్నారు (అపొ.కా.20:27-31) కావున సంఘములోని పెద్దలు నమ్మకమైన బోధను యెరిగినవారై యెదిరించువారి నోళ్ళను మూయించ గలవారై యుండ వలెను. సంఘమును నడిపించు పెద్దలు హితబోధను యెరిగినవారు కానియెడల వారు సంఘమును యెలా నడిపింపగలరు?

స్థానిక సంఘముల స్వయం నిర్వహణ విషయములో దైవవాక్యప్రమాణములను పఠించుట, ప్రార్థించుట, దీర్ఘముగా ఆలోచించుట అవసరము. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్ములను దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్ములను గూర్చియు జాగ్రత్తగా ఉండుడి (అపొ.కా.20:28-31)

ఇతరుల పరిచర్యలో జాగ్రత్త కలిగియుండుట, ప్రతి క్రైస్తవుడును తన తోటి సహోదరునికి సహాయము చేయువాడై యుండవలెను (1 పేతురు 4:10). సంఘ పరిచారకులైతే, తమ కివ్వబడిన విధులను నిర్వహించువారై యుండవలెను. పరిచారకులు పెద్దలతో కలసి పరిచర్య చేయువారై యుండవలెను. పౌలు ఫిలిప్పీ సంఘమునకు ఈ విషయము వ్రాయుచున్నపుడు - "సంఘ పర్యవేక్షణ బాధ్యత పెద్దలకు గలదు గాన పరిచారకులు పెద్దల పర్యవేక్షణలో పనిచేయువారై యుండవలెను" (ఫిలి 1:1). అపో. కా. 6వ అధ్యాయములో చూచినచో, యెరూషలేము సంఘములో పెద్దలు యేర్పర్చబడనికాలములో వారిలో పరిచర్యచేయువారే ఉన్నారు కాని వాక్యపరిచర్య చేయు పెద్దలు లేకపోయిన లోటు కనిపించినది(6:2). అందుచేత సంఘబాధ్యత కలిగిన యేడుగురిని యేర్పాటు చేసుకొనినట్లు 6:3లో చూసాము. అయితే వాక్యమునందును, ప్రార్థనయందును యెడతెగక యున్నవారు, పరిశుద్ధాత్మతో నిండుకొనినవారు, విశ్వాసము గలవారిని సంఘము యేర్పాటు చేసుకొని యున్నది (6:4). వారిలో స్తెఫను, ఫిలిప్పు అనువారు వాక్య పరిచర్య చేయువారు (6:5, 8) (అపో.కా. 8:5; 21:8). సంఘములో అక్కరలో నున్నవారికి పరిచర్య చేయుటకంటె, సంఘమును ఆత్మీయముగా పోషించు పెద్దలకు అధిక ప్రాధాన్యత యివ్వబడి క్రీస్తు సంఘములో పరిచర్య ధర్మము జరుగుటకును సంఘము క్షేమాభివృద్ధి చెందుటకును యీలాగు నియమింపబడిరి. (ఎఫెసీ 4:11-12). సంఘములోని సువార్తికుడు హితబోధను ఉపదేశించువాడుగా ఉండునట్లు సంఘపెద్దలు బాధ్యత కలిగియుండవలెను. పెద్దలు సంఘమునకు మార్గదర్శకులుగా ఉండవలెను గాని, యేలుబడి చేయువారై యుండరాదు (1 పేతు 5:2, అపో. కా. 20:28). పెద్దలు సంఘమును క్రమమగు వాక్య పరిచర్యలో నడిపింపవలెను (1 థెస్స 5:12). ఈ పై నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పజెప్పవలసిన

వ్రాసి మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడి యుండుడి (హెబ్రీ 13:17). —కె. జీవానందం, అనకాపల్లి.

—o—

పాత నిబంధన కాలములో

## ధర్మశాస్త్రములు ఎన్ని ఉన్నవి?

ధర్మశాస్త్రములు అని బైబిలునందు వ్రాయబడియుండక "ధర్మశాస్త్రము" అని మాత్రం వ్రాయబడి ఉన్నందున "ధర్మశాస్త్రము" ఒక్కటే యని తేటబడుచున్నది.

అదే ధర్మశాస్త్రము తనయొక్క స్వభావమును తెలియజేయు విధము వివిధములుగా పేర్కొనబడియుండెను. ఎట్లనగా:

1. శరీరానుసారముగా నెరవేర్చబడు ఆజ్ఞలు గల ధర్మశాస్త్రము (హెబ్రీ 7:15-16).

2. విధి రూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రము (ఎఫె 2:14). ఇవి రెండు ధర్మశాస్త్రములు కావు.

3. ఇదే ధర్మశాస్త్రము దేవదూతలద్వారా నియమింపబడెను (అ.కా. 7:53, గల 3:19). ఇది మరొకటి కాదు.

4. దీనిని మోషే వ్రాసినందున ఇది మోషే ధర్మశాస్త్రము అని పిలువబడుచుండెను (లూకా 2:22-24).

5. ధర్మశాస్త్రమును నియమించి న్యాయమును విధించినవాడు దేవుడే (యాకో 4:12). గనుక అది యెహోవా ధర్మశాస్త్రము (కీర్త 1:2) దేవుని ధర్మశాస్త్రము (రోమా 7:22, 8:7) ప్రభువు ధర్మశాస్త్రము (లూకా 2:39) అని మూడు విధములుగా పిలువబడుచుండెను.

అంతమాత్రమున ఇవి అన్ని ధర్మశాస్త్రములని తలంచుట విద్యా
నులును, అస్థిరులును చేయు పద్ధతియై యున్నది (2 పేతు 3:16).
దుచే రెండు ధర్మశాస్త్రములున్నవని చెప్పుట లేక ధర్మశాస్త్ర
లో కొంత భాగము కొట్టివేయబడి కొంత భాగము అమలులో
న్నదని చెప్పుట సత్యవిరోధుల దుర్బోధ మాత్రమే. నిబంధనలు
డు ఉన్నవి: 1. పాత నిబంధన (2 కొరి 3:14 2. క్రొత్త నిబంధన
కొరి 3:6). క్రొత్త నిబంధనను గూర్చిన దేవుని నిర్ణయమును
ుడు ప్రవక్తలద్వారా పితరులతో మాటలాడిన కాలమందే బయలు
చెను (యిర్మి 31:31). ఇశ్రాయేలు ఇంటివారితోను, యూదా
టివారితోను క్రొత్త నిబంధన చేయుదును. "ఆయన క్రొత్త నిబం
 అని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. మొదటి
ంధన లోపము లేనిదైతే రెండవ దానికి అవకాశముండనేరదు"
హెబ్రి 8:7-13). "ఆ రెండవదానిని స్థిరపరచుటకు మొదటి దానిని
ట్టి వేయుచున్నాడు" (హెబ్రి 10:9).

"మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి
మోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడిన
రు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానము పొందు నిమిత్తము
యన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు" (హెబ్రీ 9:15).
ందునుబట్టి పాత నిబంధన క్రీస్తునందు కొట్టివేయ బడెనని (2 కొరి.
:14-15) తేటబడియుండగా అది కొంతభాగమే కొట్టివేయబడెనని ఈ
బద్ధబోధకులు చెప్పుచున్నారే? అట్లైన వారి హృదయకాఠిన్యమును
ట్టి మోషే గ్రంథమును వారు చదువునప్పుడెల్ల ముసుగుతో వారి
హృదయము మూయబడి యున్నదని తెలియుచున్నది.

"ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణసిద్ధి కలుగజేయ లేదు గనుక
ముందియ్యబడిన ఆజ్ఞ బలహీనమైనందునను నిష్ప్రయోజనమైనందు

నను, అది నివారణ చేయబడియున్నది; అంతకంటె శ్రేష్ఠమైన నిరీక్ష దానివెంట ప్రవేశపెట్టబడెను. దీని ద్వారా దేవుని యొద్దకు వచ్చు చేరుచున్నాము" (హెబ్రీ 7:18-19). "మీరు మోషే ధర్మశాస్త్రము వలన ఏ విషయములలో నీతిమంతులుగా తీర్చబడలేక పోతిరో విషయము లన్నిటిలో, విశ్వసించు ప్రతివాడును ఈయన వలననే నీతి మంతుడుగా తీర్చబడునని మీకు తెలియును గాక" (అ.కా.13:39 ధర్మశాస్త్రము వలన నీతి కలుగుతుందని ధర్మశాస్త్రమునందు గల క్రియ చేసినను వారు క్రీస్తులో బొత్తిగా లేరు, కృపలో పాలుకొ (గల 5:4). "నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు క్రీ చనిపోయినది నిష్ప్రయోజనమే" (గల2:21). ధర్మశాస్త్ర మొక్క అది క్రీస్తునందు కొట్టివేయబడెను. అదే పాత నిబంధన. క్రొత్తద స్థిరపరచుటకు పాతది కొట్టివేయబడెను. మరలా చెప్పుదును. ధర శాస్త్రములు రెండులేవు. ఒక ఉదాహరణ గమనించండి : "సువా (రోమా 1:16) "మా సువార్త" (2 థెస్స 2:14) "క్రీస్తు సువా (గల 1:7). "దేవుని సువార్త" (1 థెస్స 2:8-9). నాలుగు విధాలు చదువుచున్న ఈ సువార్త ఒకే సువార్తయై యున్నదిగాని, వేరువే నాలుగు సువార్తలు కావు.

ఆలాగే ధర్మశాస్త్రము కూడా ఆయా సందర్భములను బ వేరు వేరు విధములుగా పిలువబడినను వేరు వేరు ధర్మశాస్త్రములుగ లేదు. ధర్మశాస్త్రము ఒక్కటే, అది ఒక్కసారే క్రీస్తునందు కొట్టి వేయబడెను. దాని వెంట ప్రవేశపెట్టబడిన శ్రేష్ఠమైన నిరీక్ష ద్వారా దేవుని సన్నిధానమునకు చేరుచున్నాము.

—పాల్ గూటం, గొల్లపల్లి-533 22

— o —

# "సర్వే పూజ్య" (సర్దుకు పోదామా?)

—చెఖెసాంగ్ ఆర్. (నాగాలాండ్)

"ఎవరి నమ్మకాలు వారివి. ఇతరులపై బలవంతముగా మన నమ్మకలు రుద్దడం ఏమంత శ్రేయోదాయకం కాదు" అంటూ సర్దుకు పోవడం మన మధ్య కన్పిస్తుంది. సృష్టిలో మానవుడు సర్దుకు పోయి నంతగా మరే ప్రాణి సర్దుబాటు చేసుకోలేదు.

ప్రకృతిలో ప్రతీది ప్రశస్తమే. గాలి, నీరు, నిప్పు, నింగి, నేల పంచభూతాల్లో ఏది కరువైనా మానవ మనుగడ శూన్యమే. వినీలాకాశంలో విహరించే విహంగాలు, ధరిపై చరించే చతుష్పాద జంతుజాలాలు, నీటిలో ఈదులాడే జలచరాలు, వెలుగిచ్చే సూర్యుడు, వెన్నెల పంచే చంద్రుడు, ఆకాశాన్ని అందించే నక్షత్ర సమూహం మానవ ఉనికికి ఉన్నతికి దోహదపడే ప్రతీది పూజార్హమే అనేది కొందరి నమ్మిక.

మానవ మేధస్సుతో మన్నును మలిచి, శిలలను తొలిచి, శిల్పంగా మార్చి, ఊహాశక్తితో, చేతినైపుణ్యంతో రూపకల్పన చేసి, విగ్రహాలను నిలిపి ఇవి పూజార్హం అని చాటిచెప్పేది మరికొందరి నమ్మిక. సదాచార సంపన్నుడు, మహా మనీషి, తపోబలంతో ఇంద్రియాలు నిగ్రహించి, అతీత శక్తులు సాధించి మానవ కళ్యాణానికి కంకణం కట్టుకున్న మహనీయుడని ఎంచి, అలాటి వారిని పూజింపవచ్చని నొక్కి వక్కాణించడం మరికొందరి నమ్మిక.

దేవుని వాక్య ప్రకారం చూస్తే సృష్టికర్తను విడనాడి, సృష్టింపబడినదాన్ని పూజించడం మహాపరాధమని తేటతెల్లమవుతుంది. మనలను సృజించి, పెంచి, పోషించి, రక్షించి పరలోకమందు నిత్యత్వంలో చేర్చగల త్రియేక దేవుని మాత్రమే ఆరాధించాలి. కాని, కన్పించిన ప్రతివానికి మొక్కడం, పూజించడం అజ్ఞానంతో

కూడుకున్నదే కాక, దైవ ధిక్కార నేరం క్రింద శిక్షార్హం కూ
ప్రకృతి ఆరాధికులను, విగ్రహారాధికులను గూర్చి దేవుని వాక్య
ఏమి సెలవిస్తోందో చూద్దాం:

"హోరేబులో యెహోవా అగ్ని జ్వాలల మధ్యనుండి మీతో మాటలాడిన దినమున మీరు ఏ స్వరూపమును చూడలేదు. కాబట్టి మీరు చెడిపోయి భూమిమీదనున్న ఏ జంతువు ప్రతిమనైనను ఆకాశమందు ఎగురు రెక్కలు గల పక్షి ప్రతిమనైనను, నేలమీద పాకు ఏ పురుగు ప్రతిమనైనను, భూమిక్రింద నున్న నీళ్ళయందు ఏ చేప ప్రతిమనైననూ ఆడు ప్రతిమను గానీ, మగ ప్రతిమనుగానీ యే స్వరూపము కలిగిన విగ్రహమును మీకొరకు చేసికొనకుండు నట్లును, ఆకాశముమీదైపు కన్నులెత్తి సూర్యచంద్ర నక్షత్రములైన ఆకాశ సైన్యమును చూచి మరులు కొల్పబడి నీ దేవుడైన యెహోవా సర్వాకాశము క్రిందనున్న సమస్త ప్రజలకు పంచిపెట్టిన వాటికి నమస్కరించి వాటిని పూజింపకుండునట్లు మీరు బహు జాగ్రత్త పడుడి" (ద్వితియోపదేశ కాండము 4:15-19).

అంతేకాదు, నాటి మానవుడు ఎంతటి ఘనుడైనా, నిష్ఠాగరిష్టుడై, దైవదాసుడైనా తోటి మానవుడు పూజార్హుడు కానేరడు "పేతురు లోపలికి రాగా కొర్నేలి అతనిని ఎదుర్కొని పాదముల మీదపడి నమస్కారము చేసెను. అందుకు పేతురు నీవు లేచి నిలువుము. నేనుకూడా నరుడనేనని చెప్పి లేవనెత్తి..." (అపొస్తలుల కార్యములు 10:25, 26).

స్తుతి, మహిమ, ఘనత ప్రభావములు పొంద దేవుడే అర్హుడు అవన్నీ ఆయనకే చెందాలి. ఆరాధికుల హృదయం శాంతి, సమాధానంతో నింపబడి, దైవ దీవెనలు పొందాలంటే ఆ ఆరాధన ఆత్మతో సత్యముతో కూడినదై దేవుని మాత్రమే ఘనపర్చేదై

యుండాలి. ఆదిలో ఈ సత్యారాధనకు నాంది పలికిన వ్యక్తిగా అబ్రాహామును పేర్కొనవచ్చు. "...మీరు గాడిదతో ఇక్కడనే ఉండుడి. నేనును ఈ చిన్న వాడును అక్కడికి వెళ్ళి దేవునికి మ్రొక్కి మరల మీ యొద్దకు వచ్చెదను..." (ఆదికాండము 22:5).

ఇక్కడ ఆరాధన దేవునికి మాత్రమేనని విశదపర్చుతోంది. మత్తయి సువార్తలో విద్యావంతులు, వయోవృద్ధులు, ఖగోళ శాస్త్ర పరిశోధకులై జ్ఞానులనబడినవారు యూదుల రాజుగా పుట్టిన క్రీస్తు యేసును పూజించి తీరాలని యోజనాలు పయనించి, ఎన్నెనో కష్టనష్టముల కోర్చి, పట్టువీడక బేత్లెహేము చేరి, బాలయేసును కనుగొని "సాగిల పడి ఆయనను పూజించిరి" (మత్తయి 2:11).

ఇక్కడ పూజలందుకొన్నది ప్రభువును రక్షకుడైన క్రీస్తే సుమా! అంతేకాక క్రీస్తు అపవాదిచే శోధింపబడినప్పుడు పలికిన సత్యాలు చూస్తే "నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" (లూకా 4:8).

మరొక సందర్భములో సమరయ స్త్రీతో మాట్లాడుచు క్రీస్తు వారు "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను 4:24). ఆరాధన అంశాలన్నీ దేవుడు సవిస్తరంగా వివరించాడు. అపొ. కా. 2:42 లో "వీరు అపొస్తలుల బోధ యందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి". ఆరాధన విధానమంతాను ఈ ఒక్క వాక్యంలో వివరింపబడింది. దేవుని బిడ్డలు ఎప్పుడైనా ఎక్కడైనా కూడి దేవుని స్తుతింపవచ్చు. అయినా ఆరాధనకై ప్రత్యేకంగా వారి దినములలో మొదటి దినము అనగా 'ఆది వారము'న కూడుకొనవలెను. పాడుట (ఎఫెసి 5:12; కొలస్స 3:16), వాక్యపఠనము (యోహాను 5 : 39; 2 తిమోతి 2 : 15), ప్రార్థన

(లూకా 18:1; 1 థెస్స 5:17; ఫిలిప్పి 4:6), ప్రభురాత్రి భోజనము (అ.కా. 20:7; 1 కొరింథి 11) కానుక లిచ్చుట (1 కొరింథి 16:2; 2 కొరింథి 9:7) తప్పక ఆరాధనలో అంశములై యుండాలి.

ఇంత వివరంగా మన దేవుడు మనకు నియమావళి ఇచ్చి నప్పుడు మానవకల్పిత నియమాలు, నమ్మికలతో సర్దుకు పోవలసిన అగత్య మేముంది? ఎవరి నమ్మకాలతోనో సర్దుకుపోవాల్సిన అవసరం మనకు లేదు. మన ప్రామాణిక గ్రంథము - దేవుని వాక్యమైన బైబిలు మాత్రమే.

—o—

## సంక్షిప్త వార్తలు

నవంబరు నెల సువార్తికుల సదస్సు మరియు సువార్త కూటము 30వ తేదీన చెయ్యేరు (తూ॥గో॥ జిల్లా) లో జరిగెను. అత్యధిక సంఖ్యలో విచ్చేసిన సువార్తికుల సమక్షంలో "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడవలసిన అవసరమేమి?" అను అంశము చర్చింపబడెను. ఉదయం జరిగిన సమావేశమునకు సోదరులు వడ్డి చిన్నయ్యగారు అధ్యక్షత వహించగా సోదరులు ఇ. కె.వి. ప్రసాదరావుగారు చర్చను ప్రారంభించిరి. సోదరులు బాల మోహనుగారు (పల్లంకుర్రు), Ch. జాన్‌బాబుగారు (ముంగండ) మరియు S. ఎబినెజరుగారు (పాలకొల్లు) చర్చలో పాల్గొనిరి. మధ్యాహ్న సమావేశమునకు సోదరులు N. ఏలియాగారు (దేవగుప్తం) అధ్యక్షత వహించగా పెద్దాపురం నుండి వచ్చిన T.Ch. ఫ్లెమింగ్స్‌గారు హైదరాబాద్ నుండి వచ్చిన P. ప్రకాశంగారు, జి. మత్రిక్‌గారు (పాలకొల్లు) మరియు సోదరులు జాషువా గూటంగారు, ఈ అంశముపై క్షేమాభివృద్ధి కరమైన సందేశ మందించిరి.

యూదా వ్రాసిన పత్రిక 3వ వచనంలో ఈ అంశమును

యూదా ప్రస్తావించెను. ఇతడు "యేసుక్రీస్తు దాసుడును యాకోబు సహోదరుడునైన యూదా" అని తనను గూర్చిన పరిచయ వాక్యాలతో తన చిన్న పత్రికను ప్రారంభించెను. తన పత్రికనందు క్రైస్తవులకు అత్యంత ప్రాముఖ్యమైన సందేశ మందించెను. 3వ వచనములో ఈలాగున వ్రాయబడింది. "ప్రియులారా, మన కందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడ వలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను". ఈ వచనాన్ని చదివితే యూదా మన "రక్షణ"ను గూర్చి వ్రాయాలని ఆసక్తిగలవాడై పత్రిక వ్రాయబూనుకొనగా 'పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడాలి' అని ముందుగా వ్రాసెను. అపొస్తలుడైన పౌలు కూడ పోరాడవలెనని, సన్నద్ధులై యుండవలెనని తన పత్రికలలో అనేకమార్లు హెచ్చరించెను. పోరాడాలి. సరే! 'ఎందుకు పోరాడాలి?' అనేదే యిక్కడ చర్చింపవలసిన అంశము. ఎవరిపై మన పోరాటము?

అనేకులైన అబద్ధ బోధకులు లోకములోనికి బయలువెళ్ళి పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధను నిర్లక్ష్యము చేయుట వలన ఆ బోధ నిమిత్తము పోరాడవలసి యున్నది. ఆంగ్ల బైబిలులో "విశ్వాసము నిమిత్తము మీరు పోరాడవలెనని" అని వ్రాయబడింది. ఎందుకంటే విశ్వాసము, బోధ ఈ రెండు పదాలు ఈ సందర్భంలో ఒకే అర్థాన్నిచ్చుచున్నవి. ఈ వర్క్‌షాప్ ద్వారా సువార్తికులు గొప్ప పోరాటమును సాగించుచున్నారు. అబద్ధ బోధలను సమర్థవంతముగా ఎదుర్కొని సత్యమును ప్రజల ముందుంచుటయే ఈ పోరాటము యొక్క ఉద్దేశము. మన బలమైన ప్రత్యర్థి అపవాదిపై జరిగే అవిశ్రాంత పోరాటమిది (ఎఫెసీ 6:10-17). క్రీస్తు సత్యము నిమి

త్తము అనేక మానవ కల్పిత పద్ధతులపై, బోధలపై ప్రకటించిన ప్రేమ
చిత పోరాటమిది. మన బలమైన ప్రత్యర్థిని సాహసంతో విశ్వాస
ముతో ఎదుర్కొన వలసిన ఆత్మీయ పోరాటమిది. ఈ పోరాటము
యొక్క అవసరాన్ని జాషువా గూటంగారు మిగిలిన సోదరులు చక్కగా
వివరించిరి. వాక్యపఠనమందలి మాధుర్యాన్ని సోదరులు రుచిచూచిరి.

సువార్త దండయాత్రి అనంతరము 6గురు క్రీస్తులోనికి బాప్తి
స్మము పొందిరి. రాత్రికూటము ప్రశాంత వాతావరణంలో ప్రారం
భమయ్యెను. జాషువా గూటంగారు గొప్ప సువార్త సందేశమందించిరి.
ఈ పాఠము అనేక సత్ఫలితాలను స్థానిక సంఘమునకు ఒనగూర్చ
గలిగెను. చెయ్యేరు స్థానిక సంఘము విశ్వాసముతో పట్టుదలతో
గొప్పదైన తమ వంతు పోరాటాన్ని సాగించెను. చెయ్యేరు, అనాత
వరం మరియు పరిసర గ్రామాలలో సోదరులు **E,K.V.** ప్రసాదరావు
గారు చక్కటి సువార్త పరిచర్య చేయుచున్నారు. సత్యవాక్కు పాఠ
కులకు ఆయన చిరపరిచితులే.

— o —

## బైబిలు సెమినార్

కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ వారి ఆధ్వర్యాన్న గొప్ప
బైబిలు సెమినార్ డిశంబరు 7 నుండి 12 వరకు విజయవంతముగా
సత్యవాణి భవనం (జెయిలీ బిల్డింగ్) లో నిర్వహించబడెను. ఈ సెమి
నార్‌కు మొత్తం 12 వేల మంది ప్రజలు తరలి వచ్చిరి. ఆంధ్రలోని
అన్ని జిల్లాలనుండియే గాక, ఢిల్లీ, బొంబాయి, లక్నో, కలకత్తా
మొదలగు ముఖ్యపట్టణాలనుండి సోదరులు విచ్చేసిరి. మహారాష్ట్ర,
మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహారు, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, పంజాబు,
తమిళనాడు, పశ్చిమ బెంగాల్, నాగాలాండ్ రాష్ట్రాలనుండి కూడ
సోదరులు వచ్చి పాల్గొనడం ఒక గొప్ప ప్రత్యేకతను తావిచ్చిరి.

సో॥ పెర్రి కోతంగారు, జాన్ ఫోర్డ్ గారు, డేన్ ఫోర్డ్ గారు, రోజర్ కేట్ గారు దేవుని వాక్యాన్ని ఈ ఆరు దినములు ప్రజకు సమృద్ధిగా పంచి యిచ్చిరి. ఒక్కొక్కరు గొప్ప ఆత్మీయ సందేశాల నందించిరి. సెమినార్ లో వివిధ పట్టణాల నుండి పల్లెలనుండి వచ్చిన 440 మంది క్రీస్తు లోనికి బాప్తిస్మము పొంది సంఘములో చేర్చబడిరి. కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ డైరక్టర్ నెహెమ్యా గూటంగారు, వారి పాఠశాల బృందము మరియు విద్యార్థులు అన్నీ సక్రమంగా జరుగు నట్లు, అందరికీ భోజన వసతులు సంతృప్తికరంగా జరుగునట్లు సవిస్తర మైన ఏర్పాట్లు చేసిరి. సెమినార్ అనంతరం పెర్రి కోతంగారు పిఠా పురం, వరంగల్లు పట్టణాలలో జరిపిన సువార్త కూటాలలో మరో 77 మంది క్రీస్తులోనికి చేర్చబడిరి.

* * * *

డిశంబరు నెల సువార్తికుల సదస్సు మరియు సువార్త కూటము 8వ తేదీన నర్సాపురంలో ఆశీర్వాదకరంగా జరిగెను. వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన సువార్తికుల సమక్షంలో "లేఖనానుసారమైన సంఘ మేది?" అను అంశము చర్చింపబడెను.

ఉదయం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన సమావే శాన్ని సోదరులు I.J. జయానందంగారు (సూరప్పగూడెం) ప్రార్థన చేసి ప్రారంభించగా సోదరులు N. మోజెస్ గారు (కరుగోరుమిల్లి), J. చిన్నయ్యగారు (కడలి), J. ప్రసాదరావుగారు (జి. పెదపూడి), మడ్రిక్ గారు (పాలకొల్లు) మరియు K బాలరాజ గారు (కోరుమిల్లి) చర్చలో పాల్గొనిరి. మధ్యాహ్న సమావేశమునకు సోదరులు I.J. జయానందంగారు అధ్యక్షత వహించగా సోదరులు S ఎబినెజరుగారు (పాలకొల్లు), ఇ. కె.వి. ప్రసాదరావుగారు (చెయ్యేరు), పాల్ గూటం గారు (గొల్లవిల్లి) మరియు ప్రియసోదరులు జాషువా గూటం గారు పై అంశములపై మంచి సందేశ మందించిరి.

"లేఖనానుసారమైన సంఘ మేది?" అను ఈ ప్రశ్న అత్యంత ప్రాముఖ్యమైనది. సంఘము లేఖనానుసారమైనదో కాదో తెలిసికొను టకు దేవుని వాక్యమను మట్టపుగుండు వేసి ఈ కట్టడమును పరీక్షించి

తెలిసికొనవలసి యున్నది. క్రీ.శ.33వ సం॥రములో పెంతెకొస్తు అను దినాన యెరూషలేములో 3000 మందితో ప్రారంభమయిన క్రీస్తు సంఘము ఎట్టి స్వరూపాన్ని కలిగియున్నదో ఈనాడున్న సంఘము అట్టి ఉపదేశ క్రమమును కలిగియుంటే అదే లేఖనానుసారమైన సంఘమని చెప్పిరి. సోదరులు పాల్ గూటంగారు మాటలాడుచు ఈ దినాలలో సంఘములు అనేక పేర్లు కలిగియుండుట వలన అవి వర్గ శాఖలని పిలువబడుచున్నవి. నిజమైన సంఘమును గూర్చిన ప్రశ్న ఉత్పన్నమగుటకిదే కారణమని, శిరస్సును బట్టి మనుష్యుడెట్లు గుర్తింప బడునో, సంఘము క్రీస్తు అను శిరస్సును బట్టి గుర్తింపును కలి యున్నదని చెప్పిరి.

రాత్రి కూటములో సోదరులు మార్టేరు నుండి వచ్చిన డా॥ యస్.వి. రావుగారు క్రీస్తు దేవత్వమును గూర్చి ప్రపంచ గ్రంథాలు మరియు బైబిలు ఘోషించుచున్నవని గొప్ప సువార్త సందేశ మందించిరి. నర్సాపురంలో సోదరులు వి. పద్మారావుగారు క్రీస్తును గూర్చి ఆయన సంఘమును గూర్చి మంచి పని చేయు చున్నారు. జనవరి నెల సువార్తికుల సదస్సు 26వ తేదీన భీమవరంలో **Bro.** వాసా ప్రసాదరావుగారి వద్ద జరుగును.

---

Regd. No. H/KD—45/KD H.O

From
SATYA VAKKU
P.O. Box 80
KAKINADA 533 001

No. ....................

To ....................
....................
....................
....................